మౌలిక వసతుల కల్పనకు కృషి

- ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్

కుంటాల, డిసెంబర్, 30 : మండలంలో మౌలిక వసతుల కల్పనకు తన వంతు కృషిచేస్తానని ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం జరిగిన సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శాఖల వారీగా అధికారులు నివేదికలు చదివి వినిపించారు. గత వర్షకాలంలో వెంకూర్ చెరువు ఆయకట్టు తెగి పంట నష్టం తీవ్రంగా జరిగిందని, కొందరు ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. నీటిపారుదల డిప్యూటీ ఈఈ రంజిత్ కుమార్‌ను వెంటనే వెంకూర్ సహా ఇతర చెరువు మరమ్మతులకు ప్రతిపాదనలు పంపాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఆయా శాఖల అధికారులు తమ నివేదికలను వినిపించారు. పంచాయతీరాజ్ ఏఈ రఘువంశ్ మాట్లాడుతూ.. అందాకూర్, వెంకూర్, పెంచికల్‌పాడ్ గ్రామాలకు కనెక్టివిటీ రోడ్డుకు, ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్ల మరమ్మతులకు టెండర్ పూర్తయిందన్నారు. అనంతరం దౌనెల్లిలో ప్రజా పాలన కార్యక్రమాన్ని సర్పంచ్ అహ్మద్‌తో కలిసి సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అప్కా గజ్జారాం, వైస్ ఎంపీపీ పసుల మౌనిక, ప్యాక్స్ చైర్మన్ సట్ల గజ్జారాం, ఎఫ్‌సీఐ సభ్యుడు దీక్షిత్ రావు, ఎంపీడీవో దేవేందర్ రెడ్డి, తహసీల్దార్ ఎజాజ్ అహ్మద్, కో-ఆప్షన్ సభ్యుడు గౌస్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

కిష్టాపూర్‌లో 'వికాసిత్ భారత్'

లోకేశ్వరం, డిసెంబర్ 30 : ప్రభుత్వం చేపట్టిన వికాసిత్ భారత్ కార్యక్రమం కిష్టాపూర్ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే రామారావు పటేల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో ఎస్‌బీఐ, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్లు అల్లాడి తిరుపతయ్య, అశోక్, సర్పంచ్ శైలజ నరేందర్ రెడ్డి, సర్పంచ్ సాతిరి సురేందర్ ఎంపీటీసీ జయసాగర్ రావు, బీజేపీ ముథోల్ అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ సుమన్ కుమార్, మాజీ సర్పంచ్ శ్రీధర్, పీఏసీఎస్ డైరెక్టర్లు నరహరి పటేల్, సుధీర్ రెడ్డి, సర్పంచ్‌లు భాస్కర్, సాయన్న, బీజేవైఎం మండలాధ్యక్షుడు మంద గణేశ్, సాయినాథ్ పటేల్, కైరీ మహేష్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్ మనోజ్ కుమార్, సాతిరి శ్రీధర్, గణేశ్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల స్వీకరణ

నిర్మల్ టౌన్, డిసెంబర్ 30 : నీతిఆయోగ్ కార్యక్రమంలో భాగంగా అస్పిరేషన్ బ్లాక్‌పిల్లోస్ ఫర్ యాస్పిరేషన్ ప్రోగ్రాంలో జిల్లాలో కాంట్రాక్ట్ పద్ధతిన పనిచేసేందుకు అర్హుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తునట్లు కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కడెం మండలంలో కాంట్రాక్టు పద్ధతిన పనిచేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. డిసెంబర్ 31 నుంచి జనవరి 15లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఏదేని విశ్వవిద్యాలయం నుంచి పోస్టు గ్రాడ్యుయేట్‌లో 60శాతం మార్కులతో ఉత్తీర్ణులైన వారు అర్హులని తెలిపారు. వివరాలకు 73373 40829, 90524 09418 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

కొనసాగుతున్న ప్రజాపాలన

- పెద్ద సంఖ్యలో దరఖాస్తులు సమర్పిస్తున్న ప్రజలు
- ఫారాలు లేక కొన్ని చోట్ల ఇబ్బందులు

కడెం : దరఖాస్తులను స్వీకరిస్తున్న డీఆర్డీవో విజయలక్ష్మి

మామడ/కడెం/నిర్మల్ అర్బన్/బాసర/తానూర్/భైంసా/భైంసా టౌన్/లోకేశ్వరం/ఖానాపూర్/ఖానాపూర్ రూరల్/సోన్/దిలావర్‌పూర్/ముథోల్/లక్ష్మణచాంద/దస్తురాబాద్, డిసెంబర్ 30 : నిర్మల్ జిల్లా వ్యాప్తంగా ప్రజాపాలన కార్యక్రమం కొనసాగుతున్నది. మూడోరోజు శనివారం ఆయా గ్రామాల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి, ప్రజల నుంచి అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. కాగా, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి, బారులు తీరారు. మామడ మండల కేంద్రంలో ప్రజాపాలన కార్యక్రమాన్ని ఆర్డీవో రత్నకళ్యాణి పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దార్ సర్ఫరాజ్ నవాజ్, ఎంపీడీవో రమేశ్, ఎంపీవో గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు. కడెం మండలం ఎలగడప, నవాబుపేట, పాండ్వాపూర్, దిల్దార్‌నగర్‌లో మండల అధికారులతో కలిసి డీఆర్డీవో విజయలక్ష్మి దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, తహసీల్దార్ రాజేశ్వర్, ఎంపీవో ఉపేందర్, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు. నిర్మల్ పట్టణంలోని శాంతినగర్ కాలనీ, రవినగర్ కాలనీ, సోఫినగర్ కాలనీల్లో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. కౌంటర్ల వద్ద దరఖాస్తు ఫారాలు అందుబాటులో లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. బాసర మండలంలోని మరెమ్మ ఆలయం, శారద నగర్, రవీంద్రపూర్ బాసర వద్ద 4 కౌంటర్లను ఏర్పాటు చేసి, అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నాగనాథ్, సర్పంచ్ డీ లక్ష్మణ్ రావు, వైస్ ఎంపీపీ ఓని నర్సింగ్ రావు, మాజీ సర్పంచ్‌లు మామ్మయి రమేశ్, సతీశ్వర్ రావు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు. తానూర్ మండలం ఉమ్రి(కే), బోల్సా, బెంబర్, బోరిగాం గ్రామాల్లో ప్రజలు దరఖాస్తులు చేసుకున్నారు. వైస్ ఎంపీపీ జెల్లావార్ చంద్రకాంత్, తహసీల్దార్ లింగామూర్తి, ఎంపీడీవో శ్రీనివాస్‌రావు, ఆయా గ్రామాల సర్పంచులు, కార్యదర్శులు పాల్గొన్నారు. భైంసాలోని 6, 7, 9 వార్డులకు సంబంధించిన దరఖాస్తులను ఏపీనగర్ పార్కులో, పులే నగర్ శిశు మందిర్ పాఠశాలలో స్వీకరించారు. మున్సిపల్ సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది, తదితరులున్నారు. సుంక్లి, హంపోలి, వాలేగాం, దేగాం గ్రామాల్లో దరఖాస్తులను స్వీకరించారు. తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, డీఎల్‌పీవో శివకృష్ణ, ఎంపీడీవో గోపాలకృష్ణ రెడ్డి, ఎంపీవో మోజమ్ హుస్సేన్, రూరల్ ఎస్ఐ శ్రీకాంత్, ఏఎస్ఐ మారుతి తదితరులు పాల్గొన్నారు. లోకేశ్వరం జోహర్‌పూర్ రైతు వేదికలో జోహర్‌పూర్, వాస్తాపూర్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎర్రవ్వ దిగంబర్, ఉప సర్పంచ్ భోజన్న, ఎంపీపీ నారాయణ్ రెడ్డి, తహసీల్దార్ మోతీరాం, జూనియర్ అసిస్టెంట్ నరేశ్, సెక్రటరీ సృజన, సీడీపీవో సూపర్‌వైజర్, ఏఎన్ఎం, అంగన్‌వాడీ టీచర్ పాల్గొన్నారు. ఖానాపూర్ మున్సిపాలిటీలోని ఐదో వార్డు ఇంద్రానగర్ కాలనీలో కౌన్సిలర్ పరిమి లత, కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి దరఖాస్తులు స్వీకరించారు. కౌన్సిలర్ రాజురా సత్యం, నాయకులు సురేశ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రత్యేకాధికారి మల్లి ఖార్జున్, ఎంపీడీవో బాలె మల్లేశ్, తహసీల్దార్ పరిమల్ బ్రౌమిక్, ఎంపీవో చంద్రశేఖర్ పర్యటించారు. నిర్మల్, సోన్ మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమం డిప్యూటీ సీఈవో శంకర్, తహసీల్దార్లు, ఎంపీడీవోల ఆధ్వర్యంలో నిర్వహించారు. నిర్మల్ మండలం రాణాపూర్, ఎల్లారెడ్డిపేట్, మేడిపెల్లి, భాగ్యనగర్, సోన్ మండలంలోని సిద్దులకుంటలో దరఖాస్తులు స్వీకరించారు. తహసీల్దార్లు సంతోష్, శివరాజ్, ఎంపీడీవోలు సాయిరాం, మోహన్‌రెడ్డి, ఏపీవోలు తుల రామకృష్ణ, మంజుల, ఏపీఎం గంగామణి, నర్సయ్య, అంగన్‌వాడీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు. దిలావర్‌పూర్, గుండంపల్లి, మాడెగాం గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సరిత, ఎంపీవో అజీజ్‌ఖాన్, ఏపీవో దివ్యరెడ్డి, ఐకేపీ ఏపీఎం సులోచనారెడ్డి, ఆర్ఐ సంతోష్‌కుమార్, పంచాయతీ కార్యదర్శులు చంద్రశేఖర్, సునీల్, సర్పంచులు వీరేశ్‌కుమార్, సంగీత తదితరులు పాల్గొన్నారు. ముథోల్ మండలం వెంకటాపూర్, బోరిగాం, కారేగాం, చించాల గ్రామాల్లో తహసీల్దార్ అతిఖొద్దీన్, ఎంపీడీవో సురేశ్ బాబు నిర్వహించారు. ఆయాశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. లక్ష్మణచాంద మండలం పీచర, ధర్మారం, పార్‌పెల్లి, చామన్‌పెల్లి గ్రామాల్లో జడ్పీటీసీ ఓస రాజేశ్వర్, సర్పంచులతో కలిసి అధికారులు ప్రారంభించారు. పీచరలో 693, ధర్మారంలో 120, చామన్‌పెల్లిలో 180, పార్‌పెల్లి 656 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో శేఖర్ తెలిపారు. దస్తురాబాద్ మండలం పెర్కపల్లి, భూత్కూర్‌లో ప్రజలు దరఖాస్తులు సమర్పించారు. మాజీ ఎమ్మెల్యే రేఖానాయక్ పరిశీలించారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

మామడలో దరఖాస్తుల స్వీకరణను పరిశీలిస్తున్న ఆర్డీవో రత్నకళ్యాణి

బాసర : దరఖాస్తు చేసుకునేందుకు వచ్చిన ప్రజలు

సద్వినియోగం చేసుకోవాలి

- ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్

కుంటాల, డిసెంబర్, 30 : మండలంలోని దౌనెల్లిలో ప్రజాపాలన కార్యక్రమాన్ని ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ సందర్శించారు. ప్రభుత్వం ప్రారంభించిన ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అప్కా గజ్జారాం, సర్పంచ్ అహ్మద్, ప్రత్యేకాధికారి మసాన్ రావు, తహసీల్దార్ ఎజాజ్ అహ్మద్, ఎంపీవో రహీం, కో-ఆప్షన్ సభ్యుడు గౌస్, నాయకులు జీవీ రమణారావు, వెంగల్ రావు, గుద్దేటి నర్సయ్య, ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామారావు పటేల్

వీడీసీ నాయకులపై ఫిర్యాదు

ఖానాపూర్, డిసెంబర్ 30 : ఖానాపూర్ వీడీసీ నాయకులు తమపై అనుచిత వాఖ్యలు చేశారని, వారిపై తగిన చర్యలు తీసుకోవాలని శనివారం ఎస్పీ ప్రవీణ్‌కుమార్‌కు పలువురు కౌన్సిలర్లు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని విశ్రాంతి భవనంలో విలేకరులతో మాట్లాడారు. మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లపై కౌన్సిలర్లు పెట్టిన అవిశ్వాస తీర్మానానికి గాను అనధికార వీడీసీ సభ్యులు కౌన్సిలర్లను దూషించడం చట్ట వ్యతిరేక చర్యగా ఎస్పీకి వివరించినట్లు తెలిపారు. చట్ట బద్ధంగా అభివృద్ధి కోసం అవిశ్వాస తీర్మానం పెట్టినట్లు పేర్కొన్నారు. ఇందులో కౌన్సిలర్ రాజురా సత్యం, జన్నారపు విజయలక్ష్మి, పరిమి లత ఉన్నారు.

జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక

జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

నిర్మల్ చైన్‌గేట్, డిసెంబర్ 30 : నిర్మల్‌లో తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ నిర్వహించిన ఇంటర్ డిస్ట్రిక్ట్ నేషనల్ స్పోర్ట్స్ మీట్‌లో స్థానిక విజయ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చూపారు. రన్నింగ్(అండర్-16 విభాగం)లో వై సాత్విక, ఎన్ సంజన ప్రథమ స్థానంలో నిలిచారు. గుజరాత్‌లో జరగనున్న జాతీయస్థాయి పోటీలకు సాత్విక ఎంపికైంది. లాంగ్‌జంప్ విభాగంలో బీ షారోన్ మూడోస్థానంలో నిలిచింది. ఎస్జీఎఫ్ రాష్ట్రస్థాయి సాఫ్టబాల్(అండర్-17 విభాగం)లో టీ రామ్‌చరణ్, శ్రీనిత్ బంగారు పతకాలు సాధించారు. భారత్ అర్ట్స్ హైదరాబాద్ వారు నిర్వహించిన కూచిపూడి ప్రదర్శనలో పీ కీర్తి గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు సర్టిఫికెట్ అందుకోగా, ఆమెను అభినందించారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా ఒలింపిక్ కమిటీ చైర్మన్ అయ్యన్నగారి భూమయ్య, కరస్పాండెంట్ మంచిరాల నాగభూషణం, ప్రిన్సిపాల్ సామ మోహన్‌రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు గిరిప్రసాద్, కృష్ణవేణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

యువకుడి మృతి



షేక్ ఇమ్రాన్

కుంటాల, డిసెంబర్ 30 : మండలంలోని దౌనెల్లి గ్రామానికి చెందిన షేక్ ఇమ్రాన్ (25) శుక్రవారం రోడ్డు ప్రమాదంలో గాయపడగా శనివారం మృతిచెందినట్లు కుటుంబ సభ్యుల తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. వెల్డింగ్ పనిచేసుకుంటున్న ఇమ్రాన్ శుక్రవారం నిర్మల్ నుంచి తిరిగి వస్తుండగా, సారంగాపూర్ మండలం చించోలి వద్ద బైక్ అదుపు తప్పి కిందపడిపోయాడు. తలకు బలమైన గాయాలయ్యాయి. నిజామాబాద్‌లోని దవాఖానకు తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందాడు.

సావిత్రీ బాయి పూలే జయంతి అధికారికంగా నిర్వహించాలి

మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు ఎంబడి చంద్రశేఖర్

నిర్మల్ అర్బన్, డిసెంబర్ 30 : దేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎంబడి చంద్రశేఖర్ అన్నారు. పట్టణంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం సావిత్రీబాయికి గౌరవం ఇవ్వాలని కోరారు. మహిళలు ఈ రోజు అన్ని రంగాల్లో ముందుకు సాగుతున్నారన్నారు. వచ్చే నెల 3న సావిత్రీ బాయి పూలే జయంతి వేడుకలను నిర్వహించాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఫోన్‌లో విన్నవించారు.

శ్రీరామ అక్షింతల శోభాయాత్ర

శోభాయాత్రలో గ్రామస్తులు

లోకేశ్వరం, డిసెంబర్ 30 : అయోధ్య నుంచి వచ్చిన శ్రీరాముడి అక్షింతల శోభాయాత్ర శనివారం కిష్టాపూర్‌లో ఘనంగా నిర్వహించారు. ముందుగా శ్రీ లక్ష్మీనర్సింహ స్వామి ఆలయంలో అక్షింతలకు పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆలయంలో అక్షింతలు భద్రపర్చారు. ఈ కార్యక్రమంలో సుమన్‌కుమార్, మహేశ్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, రాజు, సర్పంచ్ శైలజ, ఉప సర్పంచ్ సాతిరి సురేందర్, పీఏసీఎస్ డైరెక్టర్ సోమ సుధీర్ రెడ్డి, మనోజ్ కుమార్, పీ ప్రసాద్ రవీందర్, ఏ రాజు ఇంద్రకరణ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జీవన్ రెడ్డి, సాతిరి శ్రీధర్, గణేశ్, దోమల భోజన్న, తదితరులు పాల్గొన్నారు.

సన్మానం

భైంసా, డిసెంబర్ 30 : భైంసా పట్టణానికి చెందిన విశాల్ కులకర్ణి ఇటీవల విడుదలైన కోర్టు ఫలితాల్లో జిల్లా అడిషనల్ న్యాయమూర్తిగా ఎంపికవగా ఆయనను బీఆర్ఎస్ సీనియర్ నాయకులు విలాస్ గాదేవార్ శాలువాతో సత్కరించారు. ఈయన వెంట బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మంచి ఫలితాలు సాధించాలి

- నిర్మల్ డీఈవో రవీందర్‌రెడ్డి

మధ్యాహ్న భోజనం పరిశీలిస్తున్న డీఈవో

మామడ, డిసెంబర్ 30 : పదోతరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని నిర్మల్ డీఈవో రవీందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని పొన్కల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మట్లాడి, మధ్యాహ్న భోజనం, హాజరు శాతం పరిశీలించారు. పదో తరగతి వార్షిక పరీక్షలకు మూడు నెలల సమయం ఉన్నదని, విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా శ్రద్ధగా చదివి 10 జీపీఏ సాధించాలని సూచించారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధచూపాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మైస అరవింద్, ఉపాధ్యాయలు, విద్యార్థులు ఉన్నారు.

భైంసా : కేవైసీ కోసం బారులు తీరిన మహిళలు

ఈ కేవైసీకి బారులు

భైంసా/ఖానాపూర్, డిసెంబర్ 30 : గ్యాస్ సిలిండర్ ఈ-కేవైసీ కోసం ఏజెన్సీల వద్ద శనివారం ప్రజలు బారులు తీరారు. రాష్ట్ర ప్రభుత్వ చేపట్టిన మహాలక్ష్మి పథకం వర్తించదేమోనన్న అనుమానంతో ఆయా గ్రామాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో వచ్చి ఆఫీసుల వద్ద క్యూ కడుతున్నారు. ఖానాపూర్‌లో ఉజ్వల లబ్ధిదారుల సౌకర్యార్థం బస్టాండ్ అవరణంలో ప్రత్యేకంగా కౌంటర్లు ఏర్పాటు చేశారు. మండల వ్యాప్తంగా 5,800 మంది లబ్ధిదారులున్నారని, వచ్చే నెల 14లోగా ఈకేవైసీ చేసుకోవాలని ఇండెన్ గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది తెలిపారు.

ఖానాపూర్ : ఈ కేవైసీ చెస్తున్న ఏజెన్సీ సిబ్బంది

భార్యను చంపిన భర్త

- వివాహేతర సంబంధమే కారణం
- నిందితుడి అరెస్ట్
- వివరాలు వెల్లడించిన నిర్మల్ రూరల్ సీఐ శ్రీనివాస్

వివరాలు వెల్లడిస్తున్న సీఐ శ్రీనివాస్

నిర్మల్ అర్బన్/మామడ, డిసెంబర్ 30 : వివాహేతర సంబంధం పెట్టుకొని భార్యనే హత్యచేసిన సంఘటన మామడ మండలంలో శుక్రవారం అర్ధరాత్రి చోటుచేసుకున్నది. ఈ మేరకు నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులు, రూరల్ పోలీస్‌స్టేషన్‌లో శనివారం వివరాలు వెల్లడించారు. సీఐ శ్రీనివాస్ తెలిపిన కథనం ప్రకారం.. మామడ మండలం దిమ్మదుర్తి గ్రామానికి చెందిన సూర నర్సయ్య-లక్ష్మి(49) దంపతులు. మద్యానికి బానిసైన నర్సయ్య వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు. ఈ విషయమై భార్య తరచూ అడుగుతుండడంతో విపరీతంగా కొట్టేవాడు. విసిగిపోయిన లక్ష్మి, ఇటీవల మామడ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసి, కేసు పెట్టింది. అయినా నర్సయ్య పద్ధతి మార్చుకోలేదు. ఈ నెల 29న మద్యం తాగి వచ్చి బైక్ కొనుక్కునేందుకు డబ్బు కావాలని గొడవపెట్టుకున్నాడు. పథకం ప్రకారం ఆమెను చంపాలని నిర్ణయించుకున్న నర్సయ్య, శుక్రవారం అర్ధరాత్రి లక్ష్మి నిద్రపోయిన సమయంలో కత్తితో దాడిచేశాడు. గొంతు కోసి, తల, మొండెం వేరుచేసి పారిపోయాడు. లక్ష్మి కూతురు వనిత ఫిర్యాదు మేరకు మామడ ఎస్ఐ శ్రీకాంత్ కేసు నమోదు చేసుకున్నారు. కాగా, శనివారం మధ్యాహ్నం న్యూ సాంగ్వి ఎక్స్ రోడ్డు వద్ద పోలీసులు నిందితుడిని పట్టుకున్నారు. కత్తి, రక్తంతో కూడిన బట్టలను స్వాధీనం చేసుకున్నారు. హత్య కేసును చేధించిన నిర్మల్ రూరల్ సీఐ శ్రీనివాస్, మామడ ఎస్ఐ శ్రీకాంత్ ఇతర సిబ్బందిని ఎస్పీ ప్రవీణ్ కుమార్, డీఎస్పీ గంగారెడ్డి అభినందించారు.

'మురుగు' పట్టించుకోరా?

మురుగునీటి నిల్వతో కుంటలా మారిన ప్రాంతం

కుంటాల, డిసెంబర్ 30 : మండల కేంద్రంలోని 9వ వార్డులో డ్రైనేజీ కాలువ లేక జనావాసాల మధ్య మురుగు చేరి నీటి కుంటలా తయారైంది. దోమలు, ఈగలు, పందులకు ఆశ్రయంగా మారింది. చుట్టు పక్కల ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. పలుమార్లు అధికారులకు విన్నవించినా సమస్యను పరిష్కరించలేదని ఇక్కడి ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సమస్య పరిష్కరించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

రాజీయే రాజమార్గం

భైంసా, డిసెంబర్ 30 : రాజీ రాజమార్గమని భైంసా న్యాయమూర్తి దేవేంద్ర బాబు అన్నారు. పట్టణంలోని కోర్టులో శనివారం లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజీ అయ్యే కేసుల్లో రాజీకాకుండా పట్టుదలకు పోతే పర్యవసనాలు ఆయా కుటుంబంలోని సభ్యులపై చూపుతాయన్నారు. భవిష్యత్‌లో ఇబ్బంది రాకుండా లోక్ అదాలత్‌లో సమస్యకు పరిష్కారం చూపుతారని తెలిపారు. అనంతరం 1468 కేసులు, 12 బ్యాంక్ కేసులు, 2 సివిల్ కేసులను పరిష్కరించారు. రూ.4.90లక్షలు రికవరీ చేశారు.

కేసులను పరిష్కరిస్తున్న జడ్జి దేవేంద్ర బాబు

ఖానాపూర్‌లో 479 కేసుల పరిష్కారం..

ఖానాపూర్ టౌన్, డిసెంబర్ 30 : ఖానాపూర్ జూనియర్ సివిల్ కోర్టులో లోక్ అదాలత్‌లో 479 కేసులు పరిష్కారమైనటుల జూనియర్ సివిల్ జడ్జి జితిన్ కుమార్ తెలిపారు. కోర్టులో ఉన్న కేసులను కక్షిదారులు రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవాలని అన్నారు. బెంచ్ సభ్యులు మట్టెరి రాజశేఖర్, అసిఫ్ అలీ, న్యాయవాదులు పాల్గొన్నారు.

వైభవంగా భ్రమరాంబిక మల్లిఖార్జున కళ్యాణం

నర్సాపూర్(జీ), డిసెంబర్ 30 : మండల కేంద్రంలోని అటవీ ప్రాంతంలో వెలిసిన దేవుని చెరువు ఆలయంలో శనివారం శ్రీ భ్రమరాంభిక మల్లిఖార్జున స్వామి కళ్యాణాన్ని నిర్వహించారు. గుజరాతి కిరణ్ బాబు-సోనియా దంపతులు జరిపించారు. ఆలయంలో స్వస్తి పుణ్యాహవచనం, మూలవిరాట్ అభిషేకం, పండితులు రాజశేఖర్ శర్మ, నరహరి శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ చిన్న రామయ్య, ఎంపీటీసీ మల్లేశ్, సర్పంచ్ రాంరెడ్డి, నాయకులు కోండ్ర రమేశ్, సంజీవ్ రెడ్డి, ఎస్ఐ రవీందర్ పాల్గొన్నారు.

దేవుని చెరువు జాతర నేడే..

ఆదివారం దేవుని చెరువు జాతర నిర్వహిస్తామని, పూర్తి ఏర్పాట్లు చేశామని సర్పంచ్ రాంరెడ్డి తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

భూ ఆక్రమణపై ఫిర్యాదు

కలెక్టరేట్‌లో ఫిర్యాదు అందజేస్తున్న నాయకులు

కడెం, డిసెంబర్ 30 : మండలంలోని కన్నాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ భూమిని స్థానిక రియల్ ఏస్టేట్ వ్యాపారులు సర్పంచ్, ఇతర అధికారుల చొరవతో కబ్జా చేశారని శనివారం అదే గ్రామానికి చెందిన నాయకులు కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. వారు మాట్లాడుతూ.. పంచాయతీ పరిధిలోని సర్వే నంబర్ 266లో గల ప్రభుత్వ భూమిని సర్పంచ్ నరేందర్‌రెడ్డి, స్థానికులు బంగారు కొమురయ్య, రియల్ ఎస్టేట్ వ్యాపారులు చెన్నూర్ రాజన్న, చెన్నూరి నారాయణ కబ్జా చేశారని ఆరోపించారు. ఇప్పటికే ఈ సర్వే నంబర్‌లో 8 అక్రమ దుకాణాలు నిర్మించారని, మరికొన్ని నిర్మించేందుకు ఈ భూమిని జీవో నంబర్ 58, 59లో క్రమబద్ధీకరించి తప్పుడు రికార్డుల ఆధారంగా చేపట్టినట్లు పేర్కొన్నారు.

నేరాల నియంత్రణకే సోదాలు

మాట్లాడుతున్న పట్టణ సీఐ ఎల్ శ్రీను

భైంసా, డిసెంబర్ 30 : అసాంఘిక శక్తుల ఆటకట్టించడంతో పాటు నేరాలను నియంత్రించేందుకు కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు పట్టణ సీఐ ఎల్ శ్రీను అన్నారు. పట్టణంలోని నయాబాది, మదీనా కాలనీలో శనివారం కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శాంతి భద్రతలను కాపాడడంతో పాటు, ఎప్పటికప్పుడు ప్రజల్లో భరోసా కల్పించేందుకు కమ్యూనిటీ కాంటాక్ట్ నిర్వహిస్తుంటామన్నారు. అనుమానితులు తమ ప్రాంతంలో వచ్చి నివాసముంటే పోలీసుల దృష్టికి తీసుకురావాలని, వారిపైన నేర చరిత్ర ఉందా అనే విషయాన్ని ఆరాతీస్తామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన రాయితీలను ఉపయోగించుకొని తమ వాహనాలతో ఉన్న జరిమానాలను చెల్లించుకొని క్లియర్ చేసుకోవాలని సూచించారు. ఈ తనిఖీల్లో సరైన పత్రాలు లేని 62 బైకులు, 6 ఆటోలు, 3 కార్లు, ఒక ట్రాక్టర్ స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అవగాహన

సోన్, డిసెంబర్ 30 : యాసంగి సాగులో భాగంగా చలి సమస్యను అధిగమించేందుకు నారు మళ్లపై రైతులకు ఏఈవో అంబాజీ శనివారం సోన్ మండల కేంద్రంలో అవగాహన కల్పించారు. నారు మళ్లపైన ఇనుప చువ్వలు,